అందరికీ ఆరాధ్యుడు అంబేద్కర్..

లంగర్‌హౌస్ డివిజన్, ఇబ్రహీంబాగ్‌లో బస్తీసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వినాయక దయానంద్, వి.ఎస్. రాజు, పరమానందం, సానెం ప్రకాశ్, రాకేశ్ పటేల్ పాల్గొన్నారు.
- మెహిదీపట్నం

కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ రింగ్ రోడ్ లక్ష్మీనగర్ చౌరస్తాలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కె.శేఖర్ రెడ్డి, కోడూరి శ్రీధర్ సాగర్, రాంరెడ్డి - మెహిదీపట్నం

అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్
- మెహిదీపట్నం

రాంనగర్ గుండు వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్14 : అంబేద్కర్ జయంతిని ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పలు కూడళ్లు, బస్తీల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. రాంనగర్ గుండు వద్ద బీఆర్ఎస్ నాయకుడు శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కట్టంబావి వద్ద కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి , జీహెచ్ఎంసీ సర్కిల్-15 కార్యాలయంలో డీఎంసీ ఖాదర్‌మొయినుద్దీన్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అందరికీ ఆరాధ్యుడు అంబేద్కర్

గోల్నాక, ఏప్రిల్ 14 : అంబేద్కర్ అందరికీ ఆరాధ్యుడని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబేద్కర్ జయంతిని నియోజకర్గ వ్యాప్తంగా నిర్వహించారు. అంబర్ పేట శ్రీరమణ చౌరస్తా, గోల్నాక కృష్ణానగర్, అంబర్ పేట బాపునగర్ తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో పాటు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



గోల్నాక కృష్ణానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి సి.కృష్ణయాదవ్

గోల్నాక కృష్ణానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు

చిక్కడపల్లి : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ

అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొట్టు శ్రీనివాస్, వైస్ చైర్మన్‌లు విజయ్ యాదవ్, పవన్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, ట్రెసరర్ ఎం.రవికుమార్, జాయింట్ సెక్రెటరీలు పి.రాహుల్, సురేశ్, వినయ్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్, బాబు, సలహాదారు నరసింహ, సాయిగణేశ్, శ్రీనునాయుడు, లక్ష్మీనారాయణ, గంగాధర్, పి.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సభ్యులు కిరణ్, రాకేశ్, రాజేశ్, నవీన్‌లను ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. - ముషీరాబాద్, ఏప్రిల్ 14

అంబేద్కర్ జయంతిని వాటర్‌వర్క్స్ శారదానగర్ సెక్షన్‌లో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సీవరేజీ బోర్డు అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెక్షన్ నాయకులు వేణుగోపాల్, అధికారులు వెంకటేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.
- అబిడ్స్

ఉగాది విశిష్టతను చాటిన కవి సమ్మేళనం

నవ్య నాటక సమితి, నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ఆదివారం సాయంత్రం వసంతోత్సవం నిర్వహించారు. నవ్య ఉగాది పురస్కారాలను డాక్టర్ మాచిరాజు బ్రహ్మానందరావు (సాహిత్యం), డాక్టర్ రాధా సారంగపాణి (సంగీతం), డాక్టర్ కళాకృష్ణ (నృత్యం), డాక్టర్ కె. సాగరరావు (విద్య)కు ప్రదానం చేసి సత్కరించారు. కవి సమ్మేళనం ఆకట్టుకున్నది. విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారి, కవి ఆచార్య ఫణీంద్ర పాల్గొని ఉగాది విశిష్టతను తమ ప్రసంగంలో వివరించారు.
- తెలుగుయూనివర్సిటీ

శ్రీరామ నవమిని పురస్కరించుకొని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నేతృత్వంలో ఈ ఏడాది శోభాయాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ధూల్‌పేటలో శోభాయాత్రలో ఊరేగించే బాలరాముని విగ్రహ తయారీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం మంగళ్‌హాట్‌లోని రహంపురా ప్లేగ్రౌండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.
- అబిడ్స్

గులాబీ జెండా ఎగురవేస్తాం

గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు, మహిళా నాయకులు, డివిజన్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ హైదరాబాద్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ హాజరై తన గెలుపునకు అందరూ సహకరించాలని తెలిపారు.
- అబిడ్స్

జిల్లా శాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ
- సుల్తాన్‌బజార్

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, ఉద్యోగులు జగదీశ్ పాల్గొని నివాళులర్పించారు.
- తెలుగు యూనివర్సిటీ

అంబేద్కర్ జయంతి సందర్భంగా రెడ్‌హిల్స్‌లోని సింగరేణి భవన్‌లో మార్కెటింగ్ జీఎం జి. దేవేందర్, చీఫ్(పవర్)విశ్వనాథరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్. భాస్కర్, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ బోడ భద్రులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ లఘు చిత్రాన్ని రూపొందించిన గణా శంకర్‌ను సన్మానించారు.
- తెలుగు యూనివర్సిటీ

నిలోఫర్ దవాఖాన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్ఎంఓ డాక్టర్ నందిత, సంఘం అధ్యక్షుడు డి. రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, నాయకులు ఎల్లేశం, వెంకటయ్య, హీరాలాల్, శ్రీకాంత్, రామ్మోహన్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- తెలుగు యూనివర్సిటీ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్
- చిక్కడపల్లి

అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్
- కవాడిగూడ

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ చైర్మన్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి
- కవాడిగూడ

బడ్జెట్ పాఠశాలల సమస్యలపై సీఎంకు వినతి

కవాడిగూడ, ఏప్రిల్ 14 : బడ్జెట్ పాఠశాలల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. విద్యను వ్యాపారంగా చూసే కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాల న్నారు. ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ పాఠశాలలతో ప్రైవేట్ పాఠశాలలను చూడడం బాధాకరమన్నారు. బడ్జెట్ పాఠశాలలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని కోరారు. డీసీఈబీ ఫీజును అన్ని జిల్లాల్లో ఒకే తరహాలో వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా కోశాధికారి కె. శ్రీకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి చింతల రాంచందర్, పీజే రెడ్డి, ఎస్. శేఖర్ రెడ్డి, కె. అనిల్ కుమార్, ఎం. నాగయ్య, ఎం. లింగారెడ్డి, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్‌సీ రెడ్డి, ఆర్. రాంరెడ్డి, బి. రాఘవ, కె. రామేశ్వర్‌రెడ్డి, జి. నారాయణ రెడ్డితో పాటు 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ట్రస్మా ప్రతినిధులు

రాంనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాసరావు

అంబేద్కర్ జయంతిని సుల్తాన్ బజార్ ప్రసూతి దవాఖానలో నిర్వహించారు. ఆదివారం దవాఖాన ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు . వైద్యులు డాక్టర్ సునీత, డాక్టర్ బాల సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.
- సుల్తాన్‌బజార్

వీఎస్టీ యూనియన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ నాయకులు
- చిక్కడపల్లి

అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.
- సుల్తాన్‌బజార్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరి ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- సుల్తాన్‌బజార్

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ హైదరాబాద్ డిపో-1లో నిర్వహించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బి. క్రిష్ణారెడ్డి, ధనుంజయ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- సుల్తాన్‌బజార్

గౌలిపుర చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- చాంద్రాయణగుట్ట

గోషామహల్ జ్ఞాన్‌బాగ్ కాలనీలోని శ్రీ బాలాజీ మందిరంలో సంకట హర అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముఖేశ్ సింగ్ పాల్గొని పూజలు చేశారు.
- అబిడ్స్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరి ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- సుల్తాన్‌బజార్

అంబేద్కర్ జయంతి సందర్భంగా మాలమహానాడు ఫౌండేషన్ అధ్యక్షుడు వెన్న సదానందం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.
- రవీంద్రభారతి

జంగం బస్తీలో శ్రీ దయానంద్ మెమోరియల్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.
- అబిడ్స్

అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాఖేశ్‌జైస్వాల్ మోజాంజాహి మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- అబిడ్స్

ఉప్పుగూడ సాయిబాబానగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు.
- చాంద్రాయణగుట్ట

అయ్యప్ప జన్మదినోత్సవం, అంబేద్కర్ జయంతి సందర్భంగా భజరంగ్ సేన ఆధ్వర్యంలో సేన అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు పుత్లీబౌలి చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేశారు.
-అబిడ్స్

కామ్రేడ్ జార్జిరెడ్డికి ఘన నివాళి

కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభ ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండా నాగేశ్వర్, ఆవుల అశోక్, జావీద్ మీర్జా, నాగేశ్వరరావు, అజాద్, అనిల్, పృథ్వీ, సురేశ్, సుమంత్, రాకేశ్, తిరుపతి పాల్గొన్నారు.
- ముషీరాబాద్

కాంగ్రెస్‌లో చేరిన గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా దంపతులు టీపీసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని ఆమె నివాసంలో ఆదివారం కలిశారు. ఆమె వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.
- అబిడ్స్

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి

చిక్కడపల్లి, ఏప్రిల్14 : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని టీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ పురుషోత్తం అన్నారు. రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యలో బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవనంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురుషోత్తం హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వినోద్‌కుమార్, వి. వెంకటేశ్వర్లు, పి.వి. మునిశేఖర్, ఎస్. కృష్ణకాంత్, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, గడ్డం శ్రీనివాస్, అసోసియేషన్ చైర్మన్ రాజ్యానాయక్ పాల్గొన్నారు.